# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 17-09-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

**1. మహిళల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా "స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్"ను ప్రారంభించామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.**

**2. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జీఎస్టీ శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.**

**3. తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిటిడి అధికారులకు సూచించారు.**

**4. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేలా వేగవంతమైన వాణిజ్య విధానాలను అమలు చేస్తున్నామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.**

**5. వాస్తు కళలకు అధిపతి అయిన విశ్వకర్మ జయంతిని ఈ రోజు జరుపుకుంటున్నాం.**

==========================

మహిళల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా "స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్"ను ప్రారంభించామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. మధ్యప్రదేశ్ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ఈరోజు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం దేశ వ్యాప్తంగా "స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని దృశ్యమాధ్యమం విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ..

..వాయిస్... 30సెకన్లు

ఇది ఇలా ఉండగా.. దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు.

--------------------------

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వస్తు సేవల పన్ను -జీఎస్టీ శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. విశాఖపట్నంలోని మధురవాడలో 'తదుపరి తరం

జీఎస్టీ సంస్కరణల'పై ఈరోజు నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ..

..వాయిస్... 30 సెకన్లు

---------------------------

తిరుమలలో ఈ నెల 24వ తేదీ నుంచి జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు ఆహ్వానించారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రికి ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు శ్రీవెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు తిరుమలలో చేపడుతున్న ఏర్పాట్లపై చైర్మన్ బిఆర్ నాయుడుని అడిగి తెలుసుకున్నారు. బ్రహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని టిటిడి ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేలా వేగవంతమైన వాణిజ్య విధానాలను అమలు చేస్తున్నామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సు -2025 కు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు లండన్ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - యుకె బిజినెస్ ఫోరం నిర్వహించిన రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రోత్సాహకాలతో గత 15నెలల్లో రాష్ట్రానికి 10లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు అవసరమైన అన్ని వనరులు ఆంధ్రప్రదేశ్ కు ఉన్నాయని మంత్రి వివరించారు.

---------------------------

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమానికి ప్రాధ్యానతనిస్తున్నాయని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన "స్వస్త్ నారీ సశక్త్ పరివార్" కార్యక్రమాన్ని ఆయన ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..

...వాయిస్.. 26 సెకన్లు

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. "సేవా పర్వ్" పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ప్రయాణంపై ప్రముఖుల స్పందనలను ఇప్పుడు తెలుసుకుందాం.

వాయిస్ ఓవర్ (01 : 10)

---------------------------

వాస్తు కళలకు అధిపతి అయిన విశ్వకర్మ జయంతిని ఈ రోజు జరుపుకుంటున్నాం. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ వాహనాలు, ఆయుధాలతో పాటు దేవతల రాజ భవనాల సృష్టికర్త అని విశ్వసిస్తారు. వాస్తు శాస్త్రం, యాంత్రిక శాస్త్రం రంగంలో పనిచేసే వారికి ఈరోజు తాము చేసే పనులు విజయవంతం కావాలని కోరుకుంటూ ఆయనను పూజిస్తారు. విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు.

---------------------------

పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.నందన్ కోరారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న "స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమం సందర్భంగా నెల్లూరు నగరంలో నిర్వహించిన ర్యాలీని ఈరోజు ఆయన ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా ఇంటింటి చెత్త సేకరణకు సహకరించాలన్నారు. నిషేధిత ఏక వినియోగ ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు.

---------------------------

గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా జిల్లాలోని తురకపాలెంలో ఈరోజు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి, అక్కడి వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. అనారోగ్య పరిస్థితులు తలెత్తితే స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

---------------------------

దక్షిణ అంతర కర్ణాటక, తమిళనాడు మీదుగా ఉత్తర్, దక్షిణ ద్రోణి విస్తరించిందని అమరావతిలోని వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ఎమ్.వెంకట్రావు తెలియజేస్తూ...

వాయిస్..23 సెకన్లు

======================